క్లుప్తంగా

బస్టాండ్ ఆధునికీకరణకు నిధులు మంజూరు

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆధునికీకరణకు రూ.11.50 లక్షల నిధులు మంజూరైనట్లు కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన చంద్రుగొండ బస్టాండ్‌ను సందర్శించారు. మాట్లాడుతూ.. చుట్టు ప్రహరీ నిర్మాణంతోపాటు మురుగుదొడ్లు, మూత్రశాలలు పునఃనిర్మాణాలు చేపడుతామని, బస్టాండ్ భవన సముదాయానికి రంగులు వేయిస్తామని తెలిపారు. బస్టాండ్ పక్కన ఉన్న స్థలంలో త్వరలోనే పెట్రోల్‌బంక్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. బస్టాండ్ ప్రాంగణంలో బస్సులు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సంస్థ ఇంజినీర్ సురేష్ ఉన్నారు.

ఓటర్ల ముసాయిదాపై అభ్యంతరాల స్వీకరణ

మణుగూరురూరల్: మండలంలోని 13గ్రామ పంచాయితీలకు సంబంధించిన ఓటర్ల ముసాయిదా జాబితాను సిద్ధం చేసి నోటీస్ బోర్డ్‌లో ఉంచినట్లు మణుగూరు ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతీ గ్రామపంచాయతీలోని గ్రామాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను కూడా ఆయా పంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డులో ఏర్పాటు చేశామన్నారు. ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత బీఎల్ఓ, అధికారులను సంప్రదించాలని లేదా ఈ నెల 21వ తేదీలోపు ఆయా గ్రామపంచాయతీలోనైనా, మండల పరిషత్ కార్యాలయంలోనైనా రాతపూర్వకంగా తెలపాలని సూచించారు.

మొక్కలతోనే మనుగడ

దమ్మపేట: మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో దోహదపడతాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కను నాటారు. విద్యార్థినులతో మాట్లాడి సౌకర్యాల కల్పన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దమ్మపేట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, వంట, వసతి గదులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులకు తరగతి గదిలో మొబైల్ ఫోన్ వాడవద్దని సూచించారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐ వితరణ

చర్ల: చర్లలోని సాయినగర్‌లో గల కొమరంభీం విద్యార్థి నిలయానికి ఖమ్మం పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న నూకసాని వెంకటకృష్ణ–ఈశ్వరి దంపతులు మంగళవారం రూ.15 వేలు విలువ చేసే బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ సలహాదారులు డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు, బీఎస్ఎల్ నర్సింహారావు, వందె నర్సింహామూర్తి వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, ప్రఖండ ప్రముఖ్, గొంది శోభన్‌బాబు, తాటి పాపారావు, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రామలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్, స్వరూప పాల్గొన్నారు.

దోమలమందు పిచికారీ

మణుగూరురూరల్: సీజనల్ వ్యాధుల నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా మండల పరిధిలోని పగిడేరు గ్రామపంచాయతీ శాంతినగర్ గ్రామంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం దోమల మందును పిచికారీ చేశారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి మందులను అందజేశారు. వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, సుజాత, కౌసల్య, భారతి, వాణిశ్రీ పాల్గొన్నారు.

నిందితుడిని ఉరి తీయాలి

దుమ్ముగూడెం: ఆసిఫాబాద్ జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళపై లైంగిక దాడి చేసిన నిందితుడిని ఉరి తీయాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం లక్ష్మీనగరం ప్రధాన రహదారిపై మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేసి సీఐ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కొమరం దామోదరావు, సోందె మల్లురు, కనితి రాముడు ,కారం గోపాలరావు, మట్ట నరసింహారావు, అపక కోటి, ఆదివాసి మహిళా నాయకురాలు వాగే రాజేశ్వరి, పోడియం వెంకటరమణ, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, మాజీ సర్పంచులు పూనెం కనక దుర్గ, మీడియం జయ పాల్గొన్నారు.

ఏచూరి ఆదర్శప్రాయుడు

చర్ల: సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి ఆదర్శప్రాయుడని, ఆయనను ప్రతీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ సీనియర్ నాయకుడు చింతేరు వెంకట్రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఎస్ రామయ్య భవన్‌లో పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. ముందుగా సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కారం నరేష్, శ్యామల కాంతయ్య, గుర్రం రామ్మూర్తి, నాగమణి, భద్రకేళి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య తెలంగాణ యాదిలో..



అశ్వారావుపేట: విమోచన దినంగా బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ..

ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను ఎగురవేశారు. కాగా, ఇదే రోజును వివిధ రాజకీయ పార్టీలు వివిధ పేర్లతో నిర్వహించుకున్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవమంటే.. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన దశకు తెలంగాణ సమాజం పరివర్తన చెందిన రోజుని అభివర్ణించారు. కార్యక్రమాల్లో పలువులు అధికారులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరుటౌన్: క్యాంప్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే పాయం, నాయకులు



మణుగూరుటౌన్: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య



అశ్వారావుపేట: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



దుమ్ముగూడెం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ



మణుగూరురూరల్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎఫ్‌డీఓ మక్సూద్ మొహియుద్దీన్



అన్నపురెడ్డిపల్లి: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్



దమ్మపేట: సొసైటీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు..



గుండాల పోలీస్ స్టేషన్‌లో..



మణుగూరుటౌన్: విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న తహసీల్దార్ రాఘవరెడ్డి



గుండాల: విద్రోహ దినంగా పాటిస్తున్న ఎన్డీ నాయకులు



అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు భిక్షమయ్య ఆధ్వర్యంలో..



బూర్గంపాడు: మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం



అశ్వారావుపేటరూరల్: వారోత్సవ సభలో మాట్లాడుతున్న కొక్కెరపాటి పుల్లయ్య



కరకగూడెం: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ నాగ ప్రసాద్



అశ్వారావుపేటరూరల్: గుమ్మడవల్లి జీపీ కార్యాలయంలో..



చంద్రుగొండ: ప్రజాపాలన దినోత్సవంలో జెండావిష్కరణ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



భద్రాచలంటౌన్: జెండా వందనం చేస్తున్న బీజేపీ నాయకులు

బ్యాంబో ఉత్పత్తుల స్టాల్ సందర్శన



బూర్గంపాడు: పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల తదితరులు

చంద్రుగొండ: కొత్తగూడెం ప్రకాశం స్టేడియం ఏర్పాటు చేసిన బ్యాంబో ఉత్పత్తుల స్టాల్‌ను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండో రోజు మంగళవారం సందర్శించారు. స్టాల్‌లో ఉన్న వెదురు ఉత్పత్తులను ఆయన ఆసక్తిగా తిలకించారు. మంత్రి వెంట కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, అశ్వరావుపేట, ఇల్లందు, భద్రాచలం ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.

'మన కలప రాజులు' పుస్తకం ఆవిష్కరణ

బూర్గంపాడు: జీకేఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో ఎస్‌కె.పాషా నేతృత్వంలో రూపుదిద్దుకున్న 'మన కలప రాజులు' పుస్తకాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన క్షేత్రంలో జీకేఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు.

ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం జీకేఎఫ్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు. అనంతరం పుస్తకావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, జీకేఎఫ్ సంస్థ ప్రతినిధులు రజియా, లలిత, సరస్వత, సౌమ్య, మనోజ్, రవితేజ, రాజు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ తల్లి'కి క్షీరాభిషేకం

అశ్వారావుపేట: 2028లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అప్పుడు తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు ప్రకాశ్‌రావు, వెంకన్నబాబు, సంపూర్ణ, కలపాల దుర్గయ్య, తగరం హరి, మోటూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: మండలంలోని ముష్టిబండ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం పాలాభిషేకం చేశారు. సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంపై కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాయకులు దొడ్డా రమేష్, తూత నాగమణి, యుగంధర్, అంకత ఉమమహేశ్వరరావు, కిషోర్ పాల్గొన్నారు.



దమ్మపేట: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ఇసుక నిల్వలు సీజ్

సాక్షి ఎఫెక్ట్..

ములకలపల్లి: మండలపరిధిలోని సత్యంపేట శివారులోని అక్రమంగా నిల్వ చేసిన ఇసుక రాశులను తహసీల్దార్ గుడ్ల పుల్లారావు సీజ్ చేశారు. ఇసుక రాశుల అక్రమ నిల్వలపై 'దందా మళ్లీ మొదలైందా..' శీర్షికన మంగళవారం 'సాక్షి'లో కథనం ప్రచురితమైన విషయం విదితమే. స్పందించిన రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, అక్రమ నిల్వలపై చర్యలకు ఉపక్రమించారు. ఆరు ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసి తహసీల్ ఆఫీస్‌కు తరలించారు. ఆర్ఐలు భద్రు, సత్యావతి పాల్గొన్నారు.

ప్రతిభ కనబరచాలి

పినపాక: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని జానంపేట ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యా అవార్డు పొందిన పినపాక మండల ఎంఈఓ వీరాస్వామిని అభినందించి, సన్మానించారు. మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటిసి పోలిశెట్టి హరీష్, నాయకులు పారా వెంకటేశ్వరరావు, గంగారెడ్డి వెంకటరెడ్డి, భవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగారెడ్డి కుటుంబానికి పరామర్శ..

అశ్వాపురం: మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన పగడాల లింగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం లింగారెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాలతో నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు భిక్షమయ్య, కె.వెంకటరెడ్డి, బి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో విశ్వకర్మ వేదిక భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ జెండాను తామరపల్లి చక్రపాణి చారి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రామాచారి, ఆకోజు సునీల్ కుమార్, చలపాక మధు, మొబగాపు ఆనంద్, బ్రహ్మాచారి, దుర్గాచారి, శ్రీనివాస్ చారి, రామాచారి, రాజేశ్వర చారి, బ్రహ్మాచారి, గాళ్ల బ్రహ్మాచారి, ఆకోజు పృథ్వీ, బొల్లోజు జగన్మోహనా చారి, మొబగాపు నవీన్, ఈశ్వర్, అనిల్ చారి, పరంకుశం వినోద్ చారి, ఆలేటి మహేష్ చారి, సురేష్ చారి, కోటోజు రమేష్ చారి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల: దైవిక వాస్తు శిల్పి సృష్టికర్త విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆళ్ళపల్లి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తొలుత విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు గుంతోజు శివకుమార చారి జ్యోతి ప్రజ్వలన చేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విశ్వబ్రాహ్మణులు గుంతోజు శ్రీనివాస చారి వల్లాల నాగేశ్వర చారి,యం సదానందచారి, శంకరభక్తుల ప్రవీణ్ చారి, గుంతోజు నవీన్ చారి గుంతోజు సదానంద చారి సత్యమోజు వినోద్ శంకర భక్తుల హరిబాబు ,సత్యమోజు పరమేశ్వరా చారి, మధుసూదనాచారి, సత్యమోజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చర్ల: విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం చర్లలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన చర్లలో గల లారీ యూనియన్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వకర్మ సంఘం నాయకులు ముత్తారం రత్తయ్య, గుంటుపల్లి రమేష్‌బాబు, గడ్డం మోహనాచారి, నాంపల్లి సాగర్, నాంపల్లి నాగేంద్రాచారి, గట్టుపల్లి వంశీకృష్ణ, ముత్తారం చంద్రమౌళి, తంగళ్లపల్లి లక్ష్మణ్, శంకరాచారి, పానుగంటి.శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పీవీ కాలనీలో పర్యటించిన అధికారులు



క్వార్టర్లను పరిశీలించి సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

మణుగూరుటౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని పీవీకాలనీలో కంపెనీ క్వార్టర్లను స్థితిగతులను పరిశీలించేందుకు గత రెండు రోజులుగా ఏరియా అధికారులు పర్యటిస్తున్నారు. మంగళవారం హౌస్ అలాట్‌మెంట్ కమిటీ సభ్యులైన అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు పర్యటించి ప్రతి క్వార్టర్‌ను నిశితంగా పరిశీలించి క్వార్టర్ల పరిస్థితిపై వివరాలు సేకరించారు. ఎలక్ట్రిక్, సివిల్ పనుల మరమ్మతులకు అవసరమైన చోట వెంటనే ఆయా పనులు పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులకు సూచించారు. దీంతో పాటు ఖాళీగా ఉన్న క్వార్టర్లను క్వార్టర్స్ లేని కార్మికులకు కేటాయించే నిర్ణయంచే ఉద్దేశంతోనే కార్యక్రమం చేపట్టినట్లు అధికార ప్రతినిధి ఎస్.రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు శ్యాంసుందర్, వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ నాయకులు కృష్ణంరాజు, సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్, ఎస్టేట్స్ బాబుల్ రాజ్, మధుసూదన్, సింగు శ్రీనివాస్, ప్రవీణ్, బండి రాజేశ్ ఉన్నారు.

ఏఐటీయూసీ ప్రదర్శన

అశ్వారావుపేట: ఈనెల 22, 23న కొత్తగూడెంలో జరుగనున్న ఏఐటీయూసీ రాష్ట మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ అశ్వారావుపేటలో ప్రదర్శన నిర్వహించారు. మహాసభ ప్రచారంలో భాగంగా జీపుజాతా మంగళవారం అశ్వారావుపేటకు చేరుకున్న సందర్భంగా ఈ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు సయ్యద్ సలీం, మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జమలయ్య, ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, పఠాన్ జలాల్ ఖాన్ పాల్గొన్నారు.

ఐఎంఏ దాడులను నిలిపివేయాలి

గుండాల: గ్రామీణ వైద్యులపై మెడికల్ కౌన్సిల్, ఐఎంఏలు జరుపుతున్న దాడులను నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరావు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, సంక్షేమ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చారి, న్యూడెమోక్రసీ, ప్రజాపంథా, బీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నాయకులు ముక్తి సత్యం , అజయ్, వీరన్న, ఈసం పాపారావు, ఇల్లందుల అప్పారావు, వాగబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవలను వినియోగించుకోవాలి

దుమ్ముగూడెం: దివ్యాంగులైన విద్యార్థులు ఫిజియోథెరపీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అశోక్‌కుమార్ సూచించారు.మంగళవారం లక్ష్మీనగరం గ్రామంలోని పాఠశాలలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతీ మంగళవారం నిర్వహించే క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కల్లూరి వెంకటేశ్వర్లు, ఫిజియోథెరపిస్ట్ కనక నాగు , ప్రత్యేక ఉపాధ్యాయులు సతీష్, రాగిణిలు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు నిర్వహించాలి

బూర్గంపాడు: సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం మంగళవారం వరంగల్ జాయింట్ లేబర్ కమిషనర్ నగేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు మాట్లాడుతూ.. ప్రస్తుత గుర్తింపు కార్మికసంఘం కాలపరిమితి ముగిసినందున వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వినోద్, షేక్ అబ్దుల్ సలీమ్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హీ సేవా' ప్రారంభం

చంద్రుగొండ: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి ఎంపీడీఓ బయ్యారపు అశోక్ మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు చంద్రుగొండలో స్థానికులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అక్టోబర్ నెల 2న గాంధీ జయంతి వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు సాగుతాయని ఆయన తెలిపారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

బూర్గంపాడు: సారపాకలోని బీజేపీ కార్యాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జీవీఏ మనోహర్, గుగులోత్ బాలునాయక్, బిజ్జం శ్రీనివాసరెడ్డి, బీరక సాయి, సురేష్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులకు శ్రీకారం

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలో నిర్మించతలపెట్టిన డ్రెయినేజీ పనులకు ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణాలకు ప్రభుత్వం రూ. 3.12 కోట్లు నిధులు మంజూరు చేసింది. 28 అడుగుల వెడల్పులో నిర్మాణానికి అడ్డుగా ఉన్న కట్టడాలను తొలిగించే పనులను ఏఈ లఖన్‌నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు.